తిరుమలలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం తిరుమలలో ఉత్తర ద్వారం ద్వారా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర, నియోజక వర్గ ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. -కంది, జనవరి 10

తాగునీటి సరఫరాకు తక్షణ చర్యలు

బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

జిన్నారం (బొల్లారం) జనవరి 10 : మున్సిపాలిటీకి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ తాత్కాలిక కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సిల్ సభ్యులతో అత్యవసరంగా ప్రత్యేక సమావేశాన్ని చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, 15వ ఫైనాన్స్ కింద మిషన్ భగీరథ నిర్మాణ పనులకు సంబంధించిన ఒకే ఒక అంశంపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. అనంతరం కోటిన్నర అభివృద్ధి నిధులను ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సభ్యులు, అధికారులంతా సమన్వయంతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మే నేజర్ మల్లికార్జున్, ఆర్వో నర్సింహులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో క్రీడాపోటీలు ప్రారంభం

గుమ్మడిదలలో ఓపెన్ టూ ఆల్ క్రీడోత్సవాల్లో వాలీబాల్ క్రీడను ప్రారంభిస్తున్న అడిషనల్ ఎస్పీ సంజీవరావు

గుమ్మడిదల, జనవరి 10 : మండల కేంద్రంలో సంక్రాంతికి ముందే యువత ఆటల పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ సంజీవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టూ ఆల్ క్రీడోత్సవాలను అడిషనల్ ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ గంగాభవానీ ప్రారంభించారు. ముందుగా జాతీయజెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. అనంతరం క్రీడాజ్యోతిని అడిషన్ఎస్పీ జ్యోతిప్రజ్వలన చేశారు. మూడు రోజుల పాటు ఓపెన్ టూ ఆల్ క్రీడలను నిర్వహించనుండడంతో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పండుగవాతావరణంలో ఓపెన్ టూ ఆల్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిని అభినందించారు. సీఐ నయిముద్దీన్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, ఎంఈవో రాంబాబు, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, సీజీఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు కొలను బాల్‌రెడ్డి,చిన్న పాపని కుమార్‌గౌడ్, రైతు సంఘం జాతీయ నాయకుడు మందబలరాంరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రైతు నాయకుడు మద్దుల బాల్ రెడ్డి, గుమ్మడిదల, జిన్నారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడలు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 10 : నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. శుక్రవారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో భాగంగా ఆయాక్రీడల్లో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ సర్టిఫికెట్లు, క్రీడాకిట్లను అందజేశారు. కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, 400 మీటర్ల పరుగు పందెం పోటీలు బాల బాలికలకు నిర్వహించిన విజేతలకు

క్రీడా కిట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్

బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పుర్,జనవరి 10 : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 28.50 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. శుక్రారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలో సైతం అభివృద్ధి పనులకు రూపకల్పన చేశామని తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పాండురంగారెడ్డి

చైర్మన్ నరసింహగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి కొల్లూరు మల్లేశ్ కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జహీరాబాద్, జనవరి 10 : కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచంద్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి కందులు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే కందులను విక్రయించాలన్నారు. జహీరాబాద్ ఏడీఏ భిక్షపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సత్వార్ పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీలు

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచంద్

శ్రీనివాస్, వీర్‌శెట్టి, నాయకులు కండెం నర్సింహులు, ఖాజమియా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని యూపీఎస్ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

సదాశివపేట : జాంపూర్(కే) ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

పటాన్‌చెరు : సంక్రాంతి సంబురాల్లో గీతం విద్యార్థులు

బడుల్లో సంక్రాంతి సంబురాలు

జిన్నారం(బొల్లారం) :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ చిత్రాన్ని రంగవల్లులతో వేస్తున్న విద్యార్థినులు

ఝరాసంగం : జీర్లపల్లిలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గులను వేస్తున్న విద్యార్థినులు

సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు జరుపుకొన్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థులను ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పండుగ ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల, కళాశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 10

సంగారెడ్డి కలెక్టరేట్: తారా ప్రభుత్వ కళాశాలలో రంగోలి పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

డ్రైవర్లు, ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డికి డ్రైవర్లతో కలిసి వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్

జహీరాబాద్, జనవరి 10 : డ్రైవర్లు, ఆశవర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డ్రైవర్లు, ఆశవర్కర్లు జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు ఇళ్ల స్థలాలతో పాటు ఇతర సమస్యలను వెంటనే కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్డీవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఆనంతరం ఎమ్మెల్యే కార్యాలయాన్ని ఆశవర్కర్లతో ముట్టడించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్లను కనీస వేతనం రూ.18 వేల పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, ఆశవర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, జనవరి 10 : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశకార్యకర్తలు నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆశకార్యకర్తలకు రూ.18 వేల కనీస వేతనం చెల్లిస్తామని అధికారం చేపట్టిన తర్వాత నిర్లక్ష్యం చేస్తుందన్నారు అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. యూనియన్ వివిధ మండలాల బాధ్యులు భారతి, విటాబాయి, కృష్ణవేణి, రుక్మిణి, శ్యామల, రేష్మ, జోలిబాయి, సుజాత, జ్యోతి పాల్గొన్నారు.

ఖేడ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆశకార్యకర్తలు

ఝరా నర్సింహస్వామి అలయానికి పాదయాత్ర

కర్ణాటకలోని బీదర్ ఝరా నర్సింహస్వామి ఆలయానికి శుక్రవారం వేంకటేశ్వర శరణగతి దీక్షపారులు పాదయాత్ర-పల్లకీ సేవతో తరలివెళ్లారు. మండలంలోని గుంజోట్టి, శంశోల్లాపూర్ గ్రామాల మీదుగా వెళ్లిన ఈ పాదయాత్ర-పల్లకీ సేవకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.

-జహీరాబాద్, జనవరి 10

గురుకులాల్లో విద్యార్థులను చేర్పించాలి

జహీరాబాద్, జనవరి 10 : ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను గురుకుల విద్యాలయ సంస్థ రాష్ట్ర అదనపు కార్యదర్శి కిరణ్మయి సూచించారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక గురుకుల పాఠశాలలో పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బంది సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం టీజీ సెట్‌కు సంబంధించిన కరపత్రాలను అవిష్కరించారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కార్యదర్శి కిరణ్మయి

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

వైద్య శిబిరంలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 10 : ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్సీపురం డివిజన్ లోని మెథడిస్ట్ చర్చి ఆవరణలో భారతీనగర్ డివిజన్ పాస్టర్లు, సురక్ష సేవ సంఘం ఆధ్వర్యంలో హాండ్ ఆఫ్ హోప్ ఆశ్రమం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన వారికి బీపీ, షుగర్, కంటి, దంత, ఈసీజీ, ఎక్స్‌రేతో పాటు 18 రకాల రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, జయరాజ్, అమృతరావు, శ్యామ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిపాలిమర్స్ పరిశ్రమలో మహిళ మృతి

గుమ్మడిదల, జనవరి10 : పరిశ్రమలో ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని దోమడుగులో చోటు చేసుకుంది. బతుకుదెరువు కోసం మెదక్ జిల్లా రాజ్‌పల్లి గ్రామానికి చెందిన మూర్తి భాగ్య(35) కొన్ని నెలల నుంచి దోమడుగు పారిశ్రామికవాడలోని ప్రగతి పాలిమర్స్ పరిశ్రమలో దినసరి కూలీగా విధులు నిర్వహిస్తుంది. తోటి కార్మికులు, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం.. శుక్రవారం ప్రగతిపాలిమర్స్ పరిశ్రమలోకి ఓ వాహనం పరిశ్రమ మెటీరియల్‌తో వచ్చింది. పరిశ్రమలోకి వెళ్లిన వాహనం రివర్స్ తీసుకుంటున్న క్ర మంలో వాహనం వెనుకనున్న మూర్తిభాగ్య వస్తుండగా డ్రైవర్ గమనించలేదు. రివర్స్‌ను స్పీడ్‌గా తీయడంతో వెనుకనే ఉన్న ఆ మహిళ మీదుగా వాహనం వెళ్లింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈవిషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, నాయకులు మంగయ్య అక్కడికి చేరుకుని పరిశ్రమ యాజమాన్యంతో చర్చించారు. దీంతో పరిశ్రమ యాజమాని సూర్జిత్‌ఠాకూర్ మృతురాలు కుటుంబానికి రూ. పది లక్షల పరిహారం ఇస్తానని హామీ ఇచ్చారు. వాహనం యాజమాని లక్ష రూపాయలను ఇస్తానని తెలిపారు. అంత్యక్రియల కోసం రూ.50 వేలు అక్కడే అందజేశారు. మృతురాలికి భర్త, కుమారుడు, కూతురు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు ఎస్సై మహేశ్వర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సంగారెడ్డి కలెక్టరేట్ : సంగారెడ్డి శివారులోని శ్రీవైకుంఠపురంలో ఆలయ ఆవరణలోని వివిధ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు, పూజలందుకుంటున్న స్వామివారు

అమీన్‌పూర్ : బీరంగూడ గుట్టపై భ్రమరాంబ మల్లికార్జున ఆలయం వద్ద భక్తులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి భక్తులు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యే పూజలు చేశారు. ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 10

సదాశివపేట : వెంకటాపురంలోని వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్/కల్హేర్, జనవరి 10 : నిజాంపేట్ మండలం గమ్యానాయక్ తండాకు చెందిన గమ్యానాయక్ భార్య మృతి చెందడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, నాయకులు హేమ్లానాయక్, భూమయ్య, గంగారాం, లక్ష్మణ్ ఉన్నారు.

టెంట్ హౌస్ సామగ్రి అందజేత

ఎస్సీ కుల సంఘానికి టెంట్ హౌస్ సామగ్రి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జిన్నారం (బొల్లారం) జనవరి 10 : జిన్నారం మండల కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన మాల కులస్తుల సంఘానికి గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, టెంట్ హౌస్ సామగ్రిని స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. కుల సంఘాలకు చేయూతగా నిలిచిన నాయకులకు సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, నాయకులు భోజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంద రమేశ్, నీలం మోహన్, బ్రహ్మేందర్ గౌడ్, నర్సింగ్‌రావు, ఏర్పుల లింగం, మల్లేశ్, కిషన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చౌటకూర్, జనవరి 10 : అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. చౌటకూర్ మండలం తాడ్దానిపల్లిలో మహీంద్ర వాహనంలోని బియ్యం బస్తాలను లోడ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు పుల్కల్ ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ తన సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. పట్టుబడిన పీడీఎస్ బియ్యం 50 క్వింటాళ్లు ఉన్నట్లుగా నిర్ధారించారు. శుక్రవారం యజమానులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

కోహీర్, జనవరి10 : తెలంగాణ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను కోహీర్ పట్టణంలోని తహసీల్ ఆవరణలో శుక్రవారం తహసీల్దార్ బాలశంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్, మండలాధ్యక్షుడు తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌నాథ్, సుభాశ్‌రెడ్డి, రవికుమార్, వల్లభ్‌జోషి, నర్సింహులు, తదితరులు ఉన్నారు.

విధుల నుంచి ఈఆర్‌పీ తొలిగింపు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 10 : విద్యాశాఖలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్న సంగయ్యను విధుల నుంచి తొలిగించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం వెల్లడించారు. కల్హేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాం సంగయ్యపై వివిధ సెక్షన్ల కింద పోలీసు కేసు నమోదు, అరెస్ట్ అయిన నేపథ్యంలో విధుల నుంచి తొలిగించడం జరిగిందని డీఈవో స్పష్టం చేశారు.

రాళ్లకత్వ యువకులకు జిల్లా స్థాయి అవార్డులు

జిన్నారం (బొల్లారం) జనవరి 10 : జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో యువజన సంఘాల సమితి తరపున జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన ముగ్గురు యువజనులు అవార్డులను అందుకున్నారు. జిల్లా యువజన సంఘాల ఉపాధ్యక్షుడు ఆది రామకృష్ణ, యంగ్ ఇండియన్ యూత్ సభ్యుడు నిరుడి మహేశ్, అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు బయన్న శ్రీకాంత్‌లకు సామాజిక సేవలకు గాను తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు తమలో నూతన ఉత్తేజాన్ని నింపాయని యువజన నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

సీఐకి శుభాకాంక్షలు

అమీన్‌పూర్, జనవరి 10 : ఇటీవల అమీన్‌పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చిన నరేశ్‌ను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట కౌన్సిలర్ కృష్ణ, నాయకులు ఉపేందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, గోపాల్ తదితరులు ఉన్నారు.

సీఐకి మొక్క అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి